జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి ఆదివారం 29 జూన్ 2025 సంపుటి : 15 సంచిక : 274 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఐఎస్ఎస్ నుంచి శుభాంశు వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ

- శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ దశుభాకాంక్షలు
- అక్కడ మిషన్ విజయవంతం కావాలి
- భవిష్యత్‌లో శుభాంశు శుక్లా మరిన్ని విజయాలు సాధించాలి



## రా చీఫ్‌గా పరాగ్ జైన్


- ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది.
- జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు
- పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు.

## దేశంలోనే తొలి డిజిటల్ హైవే

- నిబంధనలు ఉల్లంఘిస్తే క్షణాల్లో చలాన్!
- మున్ముందు ఇవి స్మార్ట్‌రూపు సంతరించుకోబోతున్నాయి

## ఆర్థిక కష్టాలున్నా హామీలు

# నిలబెట్టుకోవాలి



- మహిళలకు ఉచిత బస్సు... ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే అమలు
- ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు
- హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై నేడు అధికారులతో చంద్రబాబు సమీక్ష
- అదనంగా 2,536 బస్సులు అవసరం

విజయవాడ

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ - మిగతా 2లో

## సీసీ కెమెరాల ఏర్పాటుతో

# నేరాల సంఖ్య తగ్గింది



- సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉంది
- మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని..
- సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది
- హోంమంత్రి వంగలపూడి అనిత



## 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్..

# ప్రచారమేమో చంద్రబాబుది

- చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలే
- కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు
- 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు
- ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది
- అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే చేశారు.

## జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే

# అసెంబ్లీకి రావాలి



- హామీలు అమలు చెయ్యకే 11 సీట్లకు పరిమితం చేశారు
- ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు
- జగన్ ఇంకా సీఎం అనే భ్రమలో ఉన్నారు
- జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కారు
- విలువలతో కూడిన రాజకీయం అవసరం
- వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్

రామచంద్రపురం నియోజకవర్గం

ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ,ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు.శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి,సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఏడాది పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు సైతం,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం,వైసీపీ నాయకులకు కనిపించుట లేదా,అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, పింఛన్లు పెంపు, మహిళలకు - మిగతా 2లో



## నిజాలు బయటపడుతుంటే

# ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది

- మహా న్యూస్ కు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి
- మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల
- ఇది బీఆర్ఎస్ గూండాల పనేనని తీవ్ర ఆరోపణ
- గతంలో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని వెల్లడి
- ట్యాప్ చేసిన ఆడియోను వైవీ సుబ్బారెడ్డి తనకు వినిపించారని వ్యాఖ్య
- నిజాలు బయటపడుతున్నాయనే భయంతోనే దాడులని విమర్శ
- బీఆర్ఎస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

# మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి కఠిన చర్యలు తీసుకోవాలి మచ్చా రామలింగారెడ్డి**
**రాష్ట్ర అధ్యక్షులు ఏపీడబ్ల్యూజేయు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** మహా న్యూస్ కార్యాలయంపై రాజకీయ పార్టీలు దాడి చేయడం మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఇది మాయని మచ్చ అని దాడుల ద్వారా మీడియాని తమ ఆధీనంలో తీసుకోవాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశులు, ఆనంతపురం జిల్లా కార్యదర్శి విజయరాజు తీవ్రంగా ఖండించారు, దాడి చేసిన వారిపై పీడి యాక్ట్ ప్రయోగించాలని భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావత్వం కాకుండా తెలంగాణ ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని మచ్చా రామలింగారెడ్డి అన్నారు.తన 30 ఏళ్ల జర్నలిస్టు ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని ఇటువంటి దుర్మార్గమైన సంఘటన గతంలో ఎప్పుడూ చూడలేదని ఉద్యమ చరిత్రలో ఇటువంటి సంఘటన ఎప్పుడూ చూడలేదని ఇది ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని రాజకీయ పార్టీలు తమ తీరును మార్చుకోవాలని మచ్చా అన్నారు ప్రజాస్వామ్య దేశంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి చూపించే మీడియాను కట్టడి చేయాలని దుర్మార్గమైన ఆలోచనతో ఈలాంటి దాడులు రాజకీయ పార్టీలు భయభ్రాంతులకు గురిచేయడం మీడియా స్వేచ్ఛను కాలరాయాలని చూస్తే ప్రజలు ఇలాంటి వాళ్లను రాజకీయంగా భూస్థాపితం చేసే దానికి సిద్ధంగా ఉంటారని గుర్తుపెట్టుకోవాలి, ప్రతి విషయాన్ని నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది మీడియా, మీడియాపైన కార్యాలయాలపైన దాడి చేయడం క్షమించరాని నేరం ఈలాంటి వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టి




ప్రజాస్వామ్యాన్ని మీడియా స్వేచ్ఛను బతికించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వం పథకాలను వినియోగించుకోవాలి

**వేడంగిలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన పద్మారావు**

**ప్రజాజ్యోతి( జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు మే- 28** : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని బిజెపి పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు అన్నారు. పోడూరు మండలంలోని వేడంగి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పిఎంసీ సభ్యులు,కూటమి నాయకులు, గ్రామ ప్రముఖులతో కలసి యూనిఫామ్ ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకొల్లు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు మాట్లాడుతూ విద్యార్థులు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పాఠశాల కు బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యాభివృద్ధి కి తమ వంతు కృషి చెయ్యాలన్నారు. పాఠశాల లో విద్యార్థులచేరిక పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తూ పాఠశాల స్థాయిని పెంచటానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజును ఆయన అభినందించారు. టీడీపీ నాయకులు కొట్టి రామం మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల అభ్యున్నతికి విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకువస్తూ



విద్యా వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు కొండేటి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ యడ్ల ప్రసాద్ టిడిపి, జనసేన నాయకులు కొల్లు వెంకట్రావు దుప్పనపూడి సూర్య చంద్రరావు చెల్లబోయిన వెంకటేశ్వరరావు పోడూరి అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పెద్దిరాజు పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వంశధార నిర్వాసితుల త్యాగం మరువలేనిది.

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.**

**పాతపట్నం జూన్ 28 ప్రజా జ్యోతి న్యూస్..** హిరమండలం. మండలంలో వంశధార నిర్వాసితుల చేసిన త్యాగం మరువలేనిదని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పలువురు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల త్యాగాలు వలన జిల్లా అంతా సస్యశ్యామల మవుతుందని వారి త్యాగము ఎన్నటికీ మరువలేమని అన్నారు.అలాగే హిరమండలం నకు ప్రత్యేక గుర్తింపు ఉందని అభివృద్ధికి తాను సహకారం అందిస్తానని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వము ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని దానిని ఓర్వలేని కొందరు అభివృద్ధిపై విమర్శలు చేస్తున్నారనిఆయన అన్నారు. మన శాసనసభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు ఎర్ర మండలం అభివృద్ధికి సహకరించాలని కోరారని ఆయన అన్నారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ మా నియోజకవర్గానికి త్రాగునీరు కల్పించాలని, అలాగే పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలని, కోరారు. ఎంపీపీ ప్రతినిధి తిరుపతిరావు మాట్లాడుతూ మా హిరమండలం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలేదని విద్యా పరంగా వెనుకబడి ఉన్నామని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు



అయిన ఒక విద్యాలయాన్ని మంజూరు చేయించాలన్నారు. అలాగే వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందడానికి కొన్ని సహకరించాలని కోరారు దీనికి తోడు జిల్లోడు పేట వంతెనను, టెక్కలి డివిజన్ ను కలుపుకుంటూ హిరమండలం కేంద్రాయన్ సమీపంలో ఉన్న వంశధార నదిపై ఒక బ్రిడ్జిని మంజూరు చేయాలంటూ కోరారు. అలాగే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను మా మండలానికి మంజూరు చేయాలని ఇలా మరికొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు వీటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో అవసరమైతే ప్రధానమంత్రి తోనైనా చర్చలు జరిపి మీ హిరమండలానికి ప్రత్యేక స్థానం కల్పించి తీరుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బుచ్చిబాబు, తాసిల్దార్ హనుమంతరావు ఎంపీడీవో కాళీ ప్రసాద్, కొత్తూరు సీఐ ప్రసాద్, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# కీర్తి చక్ర అవార్డు గ్రహీత రామ్ గోపాల్ నాయుడుకు అభినందనలు..





**సంత బొమ్మాళి జూన్ 28 ప్రజా జ్యోతి న్యూస్** అత్యంత ధైర్య సాహసాలతో శత్రువులను తుద ముట్టించి భారతదేశ రక్షణ రంగంలో తనకొంటూ గుర్తింపు తెచ్చుకుని కీర్తి చక్ర అవార్డు పొందిన మల్ల రామ్ గోపాల్ నాయుడు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ,వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్‌లిఅన్నారు. భారతదేశ రక్షణ రంగంలో పనిచేస్తూ శత్రువులను తుదముట్టించిన సంతబొమ్మాళి మండలం నగిరి పెంట గ్రామానికి చెందిన మెజర్ మల్ల రామ్ గోపాల్ నాయుడు కు భారత ప్రభుత్వం ప్రకటించిన కీర్తి చక్ర అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్న సందర్భంగా శనివారం నగిరి పెంట గ్రామంలో రామ్ గోపాల్ నాయుడును ఘనంగా సన్మానించారు. వైఎస్ఆర్ సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యువత రామ్ గోపాల్ నాయుడు ను ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణ రంగంలో విశేష సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ నాయుడును, కుటుంబ సభ్యులను తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ దాస్, పేరాడ తిలక్ లతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దువ్వాడ వాణి, పాల వసంత రెడ్డి, దుబ్బ వెంకటరావు, ఎంపీపీలు మేరుగ అప్పారావు, నడుపూరు శ్రీరామమూర్తి, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు కెల్లి జగన్నాయకులు, సుగ్గు రామిరెడ్డి,సంపతిరావు హేమసుందర్రాజు,ఎన్ని మన్మధరావు, నక్క భీమారావు, పొందల రామకృష్ణ, కోత సతీష్, మార్పు నాగభూషణరావు, నక్కిట్ల నరేష్, సిమ్మ సోమేశ్, సూరడ వెంకటేష్, సూరాడ రాజారావు, మల్ల రాజు, రాములమ్మ,కొన్న శ్రీరాములు, వాడాల దుర్గారావు, సీతారాం,పోలాకి మోహనరావు చిన్ని జోగారావుయాదవ్, కనితి నారాయణమూర్తి, సర్లాన బైరాగి, అంబోడి విష్ణు, బొంగి హనుమంతరావు, బగాది దివాకర్, జనార్దన్ రెడ్డి అంగ మల్లేసు, అట్టాడ అప్పన్న,ఉప్పాడ లోకనాథం పలువురు సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాప్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన. కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం అన్వేషణ న్యూస్ జూన్ 27** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, ఆర్టీసీ చైర్మన్ దన్ను దొర, మాజీమంత్రి నక్క ఆనందబాబు, పాల్గొన్నారు. అనంతరం క్రీడల శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి శాప్ డైరెక్టర్ గా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరి చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆమె ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను తగిన ప్రోత్సాహం అందించి వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని శాప్ డైరెక్టర్ జగదీశ్వరి అన్నారు. అనంతరం క్రీడల శాఖ మంత్రి ఎంపీ లను శాప్ డైరెక్టర్ ని గజమాలతో, పూలమాలతో మరియు సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి...

**సర్పంచ్ కలుం బాపిరాజు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 28** ఉపాధి హామీ శ్రామికులు పనులను సద్వినియోగం చేసుకోవాలని ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు సూచించారు. శనివారం పోలవరం మండల పరిధిలోని గుంజవరం గ్రామంలో రాయుడు చెరువు బోదెలో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ శ్రామికులు ఈ వర్షాకాలంలో పనులు చేసే బోదేలను శుభ్రం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన... ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 28** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ట్రైకర్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు...

## పార్ధవ దేహానికి నివాళులర్పించిన... ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 28** పోలవరం మండలం ఇటుకలకోట గ్రామనికి చెందిన మాజీ జెడ్పిటిసి కుంజం సుభాషిని మామయ్య అశోక్ తండ్రి మృతిచెందగా వారి పార్ధవ దేహానికి ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పోలవరం మండలం చింతపల్లి గ్రామంలో పీఎం-జన్‌మన్ కార్యక్రమాన్ని నిర్వహించిన... ఐ టి డి ఏ పి ఓ, కె. రాములు నాయక్,

**ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 28** పోలవరం మండలం చింతపల్లి గ్రామంలో పోలవరం ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, ఆధ్వర్యంలో చింతపల్లి గ్రామంలో పీఎం జన్మన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ గా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ (పి వి టి జి) ప్రాజెక్ట్ ఆఫీసర్ రిషబ్ చతుర్వేది, ఐటీడీఏ పీవో ఆర్డీవో,ముఖ్య అతిధిలు గా పోలవరం ఎంపీపీ సుంకర. వెంకటరెడ్డి, పాల్గొన్నారు. అనంతరం చింతపల్లి గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఐటిడిపిఓ మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆయన అన్నారు. అనంతరం జన్మన్ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సమస్యను వివరిస్తూ మా గ్రామానికి ముఖ్యంగా రోడ్డు మార్గం లేదని ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఈ సమస్యను తీర్చాలని పీఎం జన్మన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులకు, మండల అధికారులకు గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటం. గంగాదేవి, డిప్యూటీ ఎంపీడీవో య. రాజారావు, వివిధ శాఖల అధికారులు మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్.. ప్రచారమేమో చంద్రబాబుది

**తాడేపల్లి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలేనని విమర్శించార వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్. ఆయన సీఎం అయిన ప్రతీసారి ఇలాంటి కట్టుకథలే చెప్పుకుంటూ ఉంటారని మండిపడ్డారు. శనివారం, జూన్ 28 తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదనే విషయాన్ని పోతిన మహేష్ గుర్తు చేశారు. ' 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు. 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు. ఇలా ప్రతిసారీ దారుణమైన అబద్ధాలు చెప్పి జనాన్ని వంచిస్తూనే ఉన్నారు. కోటి యాభై లక్షల మంది నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నట్టు చంద్రబాబుకు చెందిన ఎల్లోమీడియానే చెప్పింది. మరి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు?, ప్రపంచంలో ట్రెండింగులో ఉన్న నాలుగు పదాలను పట్టుకుని అది తానే చేశానంటూ భజన చేయించుకోవటం చంద్రబాబుకు అలవాటు. చంద్రబాబు చెప్పే మాటలు హంబక్కేనని ప్రజలు గుర్తించాలి. జగన్ తెచ్చిన పరిశ్రమలను కూడా తానే తెచ్చినట్టు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది. అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే



చేశారు. కానీ చంద్రబాబు చేసినట్టు భజన చేసుకుంటున్నారు ఇలా అనేక ప్రాజెక్టులను జగన్ తెస్తే చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారు. పెట్టుబడులు తెచ్చేది జగన్, ప్రచారం చేసుకునేది చంద్రబాబు. కూటమి నేతల బెదిరింపులు, దాడులకు పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఎవరైనా పెట్టుబడులు పెట్టటానికి వస్తారా?, బాలాజీగోవిందప్ప లాంటి పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇక ఎవరు పెట్టుబడులు పెడతారు?, జిందాల్ కూడా చంద్రబాబు ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక మహారాష్ట్రకు పారిపోయారు. తాడిపత్రిలో ఆదినారాయణరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపై దాడి చేయించారు. పల్నాడులో టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సిమెంట్ ఫ్యాక్టరీలపై దాడి చేయించారు. శ్రీకాకుళం, శ్రీకాళహస్తిలలో అక్కడి ఎమ్మెల్యేలు కమిషన్ల కోసం వేధించలేదా?, మైహోం వారి సిమెంట్ ఫ్యాక్టరీపై వేధింపులకు పాల్పడలేదా?, కృష్ణపట్నం పోర్టు నుండి కమీషన్లు ఇవ్వలేదని సోమిరెడ్డి దాడి చేశారు. కమీషన్లు ఇవ్వకపోతే ఎమ్మెల్యేలు సీజ్ ద ఫ్యాక్టరీ అంటున్నారు. ఇలాంటి వారి వలన రాష్ట్రానికి ఎలా పెట్టుబడులు వస్తాయి?, అశోక్ లేలాండ్ 2021లో జగన్ హయాంలోనే ఉత్పత్తి ప్రారంభించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్టింగ్ కూడా అయింది. కానీ లోకేష్ వెళ్ళి మళ్ళీ ప్రారంభిస్తున్నట్టు బిల్డప్పులు ఇచ్చారు డైకిన్ సంస్థ 2022లో జగన్ హయాంలో ప్రారంభిస్తే దాన్ని కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నారు. ఎవరి హయాంలో ఎన్నెన్ని పరిశ్రమలు వచ్చాయో చర్చకు సిద్ధమా?, చంద్రబాబు బినామీ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములను కట్టబెడుతున్నారు. ఎకరం 99 పైసలకే ఎవరికోసం ఇస్తున్నారో చంద్రబాబు, లోకేష్ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు ఏమీ లేవు. ఉద్యోగాల కల్పన అనేదే జరగటం లేదు. కానీ వేల కోట్ల విలువైన భూములను తమ బినామీ కంపెనీలకు దోచి పెడుతున్నారు. దీనిపై ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి' అని పోతిన మహేష్ పేర్కొన్నారు.

# కాటమనేని భాస్కర్‌కు స్థానచలనమేనా

**విజయవాడ :** ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ- సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంట



కాటమనేని భాస్కర్ (పాతచిత్రం)

కాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమీక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ-సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి తన స్థానం మారినపుడల్లా తనతో పాటు ఆరుగురు సిబ్బందిని వెంట తీసుకు వెళ్లడం రివాజుగా మారింది. డ్రైవర్, అటెండర్, సీసీ వంటి వారిని ఎక్కడకు వెళితే అక్కడకు బదిలీ చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సాధారణంగా ఏ శాఖకు సంబంధించిన సిబ్బంది అదే శాఖలో కొనసాగాల్సి ఉన్నా సదరు అధికారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో 2014-16 మధ్య కాలంలో సమీకరించిన 34వేల ఎకరాలకు సంబంధించి రైతుల వాటా ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. రైతులకు ఇచ్చిన ప్లాట్లలో మౌలిక సదుపాయాల లేకపోవడంపై వారి నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో రెండో దశ సమీకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతుల ఫిర్యాదులను పరిసీఆర్డీఏలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి దాని బాధ్యతల్ని సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత కమిషనర్ కన్నబాబును రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా నియమించనున్నట్టు వార్తలు వెలువడ్డాయి. ప్రస్తుతం గవర్నర్ కార్యదర్శిగా ఉన్న హరిజవహర్‌లాల్ జూన్ 30న పదవీ విరమణ చేయనుండటంతో ఆ పోస్టులోకి కన్నబాబును పంపే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఆయన స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబుకు సీఆర్డీఏ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది

# హై లెవల్ సరే...కేడర్ సంగతేంటీ

కాకినాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024 లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్



కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించుకుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు. అసలు నిజం చెప్పాలంటే జనసేనఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

## ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,536 బస్సులు అవసరం**

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా**

రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే**

మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## నిజాలు బయటపడుతుంటే ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై వార్తలు ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్పడడాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను వెలికితీస్తున్న మీడియా సంస్థపై భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమని ఆమె అన్నారు. "తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై, బీఆర్ఎస్ గూండాల దాడిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఛానెల్ లో పనిచేసే సిబ్బందిపై, ముఖ్యంగా మహిళా జర్నలిస్టుల మీద దాడి హేయమైన చర్య. ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తాయి. నా ఫోన్ ట్యాప్ చేశారు. ట్యాప్ చేసిన ఆడియోనే వైవీ సుబ్బారెడ్డి గారు నాకు వినిపించారు. ఉన్నమాట అంటే ఉలుకెక్కువ అన్నట్లు... ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీ దొంగ చెవులను పసిగడుతుంటే దాడులకు దిగుతారా? వాస్తవాలు చెప్పే వాళ్లను చంపాలని చూస్తారా? అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరి ఫోన్లనైనా ట్యాప్ చేయవచ్చా? అడిగినోళ్లకు సైతం ట్యాప్ చేసిన కాల్ రికార్డ్స్ పంపవచ్చా? దొంగతనంగా ఫోన్లు ట్యాప్ చేసి నీచానికి ఒడిగడతారా? తీగ లాగుతుంటే డొంక కదులుతుంది అన్నట్లు సిట్ విచారణలో నిజాలన్నీ బయట పడుతుంటే, ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది. తక్షణమే మహా న్యూస్ యాజమాన్యానికి బీఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు

## జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి

-మొదటిపేజీ తరువాయి



దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం,ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం,దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తుమన్నారు.అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఆక్షేపించారు.నా ఎస్సీ, నా బీసీ,నా మైనారిటీలు అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు.ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు,రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్,జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు.ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారని,ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు.దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు.రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు.పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి,బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ,విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు.రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ,కియా,అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు.పల్నాడు జిల్లా నల్లపాడులో జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోతే ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయారు. ఇదేనా మీ మానవత్వం విలువలు లేవు,ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానాలను గౌరవిస్తూ నేను కామెంట్ చెయ్యనన్నారు.కానీ విలువలు ముఖ్యం,వైసిపి పార్టీ సీను అయిపోయిందని,ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపండని,ప్రజలు క్షమించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తాం,ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు,ప్రజలకు అంకితం ఇస్తాం.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం, దానితో పాటు అభివృద్ధి మా ప్రధాన అజెండా వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.

# అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన





భాస్కరరావు ని పలకరించిన మురళిరాజు

**కాకినాడ జూన్ 28 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** పత్తిపాడు నియోజకవర్గం లోని శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన కోగురి భాస్కరరావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి కృష్ణంరాజు వారిని పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందచేసి భాస్కరరావు కి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపిటిసి దడాల సతీష్ ,వైస్సార్సీపీసీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు ,వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు ,తాటిపాక కృష్ణ ,గోపాలపట్నం మాజీ సర్పంచ్ కటకం ఈశ్వరరావు ,పలివెల కొండలరావు ,ఎంపీటీసీ కొండి సతీష్,గంపల సత్తిబాబు ,వెలిశెట్టి శ్రీను,అభిరుచి శ్రీను ,పెద్దింటి లక్ష్మణ్ ,సిరపరపు ఏసుబాబు,కొల్లు గణేష్,పెండ్యాల నారాయణ ,పెద్దిరెడ్డి హరిబాబు,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు


# పదవ,తరగతి పరీక్షలో ప్రతిభ చూపిన బాలికల వసతి గృహ విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం





**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 28-06-2025**,కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపి ట్రిబుల్ ఐటీ కూడా సెలెక్ట్ అయినా విద్యార్థిని తెలుగు సౌమ్య, పి. ఛాందుబీ, కే.పి. సుమతి లను వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 బి89 పదవతరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం నగదు, జ్ఞాపిక మరియు ప్రతిభ చూపిన విద్యార్థినిల తల్లిదండ్రులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా వీరిని చక్కగా తీర్చిదిద్ది తన వృత్తిని దైవంగా భావించి చిత్తశుద్ధితో కృషి చేసిన వెల్దుర్తి బాలికల వసతి గృహ అధికారిని శైలజను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆమెతో పాటు వారికి విద్యను బోధించిన ట్యూటర్స్ హిందీ పండిట్ గఫూర్, శ్రీనివాసులును ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ అధికారిణి కవిత బాయిని, వసతి గృహం లో వాచ్ మెన్ గా ఉండి పదవీ విరమణ చేసిన సారమ్మను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు హరి సింహానాయుడు మాట్లాడుతూ రైతులు, రైతు కూలీల పిల్లలు ఎక్కువగా చదువుకుంటున్న ఈ బాలికల వసతి గృహంలో వసతి గృహాధికారిణి శైలజ తల్లి, తండ్రి, గురువు, దైవం అన్ని తానై వారి పట్ల చూపిన శ్రద్ధ మరియు ట్యూటర్స్ వారికి సబ్జెక్టుల పట్ల కలిగించిన అవగాహన మరియు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చేసిన ఉత్తమ భోదన కృషి తో విద్యార్థులు ఎంతో చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో పట్టుదలతో చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు కావడం జరిగిందని వారిలో సౌమ్య ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ కావడం జరిగిందని. వసతి గృహ అధికారిణి శైలజ మరియు విద్యార్థినిలు కష్టపడి వెల్దుర్తి ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని రాష్ట్రంలోనే అత్యున్నతమైన వసతి గృహంగా పేరు తీసుకువచ్చారని అందువలన1988- 89 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులమైన మేము తలకొంత నగదును పోగు చేసుకుని ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని కార్యక్రమంలో భాగంగా ఈరోజు జీవితంలో ఎంతో ఎదగాల్సిన ఈ విద్యార్థినిలను ప్రోత్సహించడం జరుగిందని తెలిపారు. రాబోయే సంవత్సరాలలో కూడా బాలికల వసతి గృహంలో ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని చేతనైన సేవ చేస్తామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శేక్షవలి, తెలిపారు . విద్యార్థినీలకు నగదు పురస్కారం అందజేస్తున్న విషయం తెలుసుకొని వెల్దుర్తి బాలికల ఉన్నత పాఠశాల 2010- 11 పదవతరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థినీలు కొంత నగదును ప్రథమ ద్వితీయ తృతీయ సాధించిన విద్యార్థినీలకు హెల్పింగ్ హ్యాండ్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రభుత్వ బాలికల వసతి గృహ అధికారిని శైలజ, గ్రంథాలయ అధికారిణి కవిత బాయి, శ్రీనివాసులు, హిందీ పండిట్ గఫూర్ పూర్వ విద్యార్థులు షేక్షావలి, పెద్ద రజాక్, కుమారు ,ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల తర్వాత థాక్రే బద్రర్స్ రీయూనియన్.. దేనికి సంకేతం?



మహారాష్ట్ర రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామం చోటు చేసుకోబోతోందా?. రాజకీయంగా తీవ్ర విభేదాలతో రెండు దశాబ్దాలపాటు దూరంగా ఉన్న సోదరులు ఉద్దవ్ థాక్రే, రాజ్ థాక్రే.. ఒకే వేదికను పంచుకోబోతుండడమే ఇందుక కారణం. ఈ బ్రదర్స్ రీయూనియన్పై ఇప్పుడు మరాఠానాట ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) కింద త్రిభాషా సూత్రం అమలులో భాగంగా.. పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేయడాన్ని నిరసిస్తూ విపక్షాలు జులై 5వ తేదీన నిరసనకు పిలుపు ఇచ్చాయి. ఈ కార్యక్రమానికి శివసేన ఉద్దవ్ థాక్రే వర్గం(యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినేతలు మద్దతు ఇవ్వబోతున్నారు. ఈ విషయాన్ని 'ఎక్స్' పోస్టులో శివసేన (యూబీటీ)ఎంపీ, ప్రతినిధి సంజయ్ రౌత్ తెలియజేశారు. తొలుత ఈ రెండు పార్టీలు ఈ అంశంపై వేర్వేరుగా నిరసనలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత ఇద్దరు నేతలు మరాఠీల ప్రయోజనం కోసం వేర్వేరు నిరసనలు నిర్వహించడం సముచితం కాదని గ్రహించి, నిరసన ప్రదర్శనలను సంయుక్తంగా నిర్వహించాలని ప్రతిపాదించారు. మహారాష్ట్ర సర్కారు మరాఠీ , ఇంగ్లీష్-మీడియం పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు హిందీని తప్పనిసరి మూడవ భాషగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీనిపై పలు వర్గాల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాక్రే సోదరుడు శ్రీకాంత్ థాక్రే తనయుడే రాజ్ థాక్రే. శ్రీకాంత్ థాక్రే రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనప్పటికీ.. ఆయన తనయుడు రాజ్ థాక్రే.. బాల్ థాక్రే వారపత్రిక మార్మిక్లో కార్టూనిస్ట్గా పనిచేశాడు. అక్కడి నుంచే ఆయన రాజకీయ ప్రస్థానానికి పునాది పడింది. అయితే.. 90వ దశకంలో శివసేనలో రాజ్ థాక్రేకు మంచి ప్రజాదరణ ఉండేది. పార్టీ శ్రేణులు, బాల్ థాక్రే అభిమానులు రాజ్నే వారసుడిగా భావించేవారు. కానీ 2003లో బాల్ థాక్రే తన కుమారుడు ఉద్ధవ్ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమించాడు. దీంతో రాజ్ అసంతృప్తికి లోనయ్యారు. తదనంతర పరిణామాలతో.. 2006లో శివసేనను విడిచిపెట్టి మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అనే కొత్త పార్టీ స్థాపించారు. అప్పటి నుంచి ఈ సోదరుల మధ్య రాజకీయంగా తీవ్ర విభేదాలు కొనసాగాయి. దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత వీరిద్దరూ ఒకే సమస్యపై రాజకీయ వేదికను పంచుకోవాలనుకోవడం.. మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. ఇది తాత్కాలిక ఐక్యతా? లేక శివసేన పునఃఏకీకరణకు సంకేతమా?.. బీజేపీ రాజకీయంపై ఇది ఎలాంటి ప్రభావం చూపించబోతోందో?.. అంటూ మహారాష్ట్రలో జోరుగా చర్చ నడుస్తోంది.

# ఎయిరిండియా ప్రమాదం: డీఎన్ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260



ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఆఖరి మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్యను 260గా తేల్చారు. విమానంలోని 241 మంది సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత అంచనా వేసినప్పటికీ.. చివరకు 260గా నిర్ధరించారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న కాసేపటికే ఓ వైద్యకళాశాల వసతిగృహంపై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ఒకరు మినహా మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలంలో ఉన్న పలువురూ మృతి చెందారు. శరీరాలు గుర్తుపట్టరాని విధంగా మారడంతో.. అధికారులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. దాదాపు రెండు వారాల తర్వాత ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చింది. "విమాన ప్రమాదానికి సంబంధించి ఆఖరి మృతదేహానికి డీఎన్ఏ మ్యాచింగ్ పూర్తయ్యింది. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించాం" అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాకేశ్ జోషి తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 260కి చేరినట్లు వెల్లడించారు. అందరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. గాయాలపాలైన మరో ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఎయిరిండియా ప్రమాదం.. దర్యాప్తు అధికారికి 'ఎక్స్' కేటగిరీ భద్రత వాస్తవానికి ఈ నెల 23 నాటికే 259 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. 241 మంది విమాన ప్రయాణికుల మృతదేహాల్లో ఒకదాన్ని డీఎన్ఏ మ్యాచింగ్ కోసం పెండింగ్లో ఉంచారు. శుక్రవారం ఆఖరి మృతదేహం గుర్తింపును నిర్ధరించినట్లు తెలిపారు. 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడియన్ ఉన్నట్లు చెప్పారు. "విమాన ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టరాని విధంగా మారాయి. ఎక్కువ సంఖ్యలో మృతులను గుర్తించాల్సి రావడంతో.. డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. ఇటువంటి సందర్భాల్లో మృతుల డీఎన్ఏను వారి కుటుంబ సభ్యుల నమూనాలతో సరిపోల్చేందుకు నెలల సమయం పడుతుంది. కానీ, ఈ కేసులో దాదాపు రెండు వారాల్లోనే పూర్తయ్యింది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

## వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి - డయోరియా వ్యాధిని నివారించండి

డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య



**బద్వేల్ జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు బద్వేల్ పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి,గాండ్ల వీధి సచివాలయం పరిధిలోని గాండ్ల వీధి నందు స్టాప్ డయోరియా క్యాంపెయిన్ నిర్వహించి 0-5 సంవత్సరాల వయసులోనే చిన్నపిల్లలు వారికి వచ్చు డయోరియా వ్యాధిని గురించి తల్లులకు ఆరోగ్య విద్య ద్వారా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య అవగాహన కల్పించారు, ప్రతి తల్లి 0-5 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్న పిల్లలకు వచ్చు డయోరియాల వ్యాది కి తీసుకొనవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత పైన,పరిసరాల పరిశుభ్రత పాటించి, వ్యాధి నిరోధక టీకాల ఇప్పించి ఐదు సంవత్సరాల పిల్లలు అందరికి కూడా విటమిన్ ఏ ద్రావణం మరియు సంవత్సరంలో పిల్లలకు రోట వైరస్ వ్యాక్సిన్ ఇప్పించి ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను నివారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఏఎన్ఎం నాగరాజమణి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



**ఎల్.ఎన్.పేట జూన్ 28, ప్రజా జ్యోతి న్యూస్** ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకున్న కేంద్రమంత్రి ,ఎమ్మెల్యే ... సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన కేంద్రమంత్రి ,ఎమ్మెల్యే .. పాతపట్నం నియోజకవర్గం ఎల్ ఎన్ పేట మండల ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## పంతం తమ్మిరాజు బాబు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



**కాకినాడ జూన్ 28 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పంతం తమ్మిరాజు బాబు మేనకోడలు అమ్ము ఇటీవలే మరణించడంతో శనివారం తమ్మి రాజబాబు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్.ఈ సందర్భంగా అమ్ము చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి చిన్న వయసులోనే మరణించిన అమ్ముకు ఆత్మ శాంతి కలగాలని నవీన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ,బస్వా చినబాబు,జ్యోతుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిచక్ర పతక గ్రహితను ఘనంగా సన్మానించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**సంతబొమ్మాలి, ప్రజా జ్యోతి న్యూస్:** రాష్ట్రపతి చేతుల మీదుగా కీర్తిచక్ర పతక గ్రహిత మల్లా రామ్ గోపాల్ నాయుడుని మాజీ స్పీకర్ ,రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ,మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ టెక్కలి నియోజకవర్గం ఇంచార్జి పెరడ తిలక్ ఘనంగా సన్మానించారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో తన సహచరులతో ఐదుగురు మిలిటెంట్లను మట్టు పెట్టిన మేజర్ మల్లా రామ్ గోపాల్ నాయుడుని సంతబొమ్మాళి మండలం నగరి పెంట గ్రామంలో ఆయన నివాసంలో శనివారం ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,కళింగ కుల రాష్ట్ర అధ్యక్షుడు దుంపల రామారావు (లక్ష్మణరావు) ,దువ్వాడ వాణీ, టెక్కలి కోటబొమ్మాళి సంతబొమ్మాళి ఎంపీపీ లు జడ్పీటీసీ లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:






ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు చేసిన సంక్షేమ,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిళ్లకు మరియు నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు.శనివారం గుంతకల్లు పట్టణంలోని పరిటాల శ్రీరాములు కల్యాణమండపం నందు గుంతకల్లు నియోజకవర్గం క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్లు,మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్త లతో కూటమి ప్రభుత్వం ఏర్ప డి సంవత్సరం పూర్తి చేసుకు న్న సందర్భంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారంతో మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకా లు కూడా ఒక్కొక్కటిగా చక్కగా అమలు పరుస్తున్నా రని అన్నారు.మొన్నటికి మొన్న విద్యార్థుల కోసం తల్లికి వందనం పథకం అమలు చేసి ఇంట్లో ఎంతమంది చదివే పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద తల్లుల ఖాతా లో డబ్బులు జమ చేయడం జరిగింది.అలాగే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అవ్వతాతలకు పెన్షన్ రూ: 4000 ఇచ్చామని,అలాగే మహిళలకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ లు కూడా అమలు చేసారుఅని తెలిపా రు.అలాగే త్వరలో రైతన్నలకు కూడా అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేస్తా ము అని తెలిపారు.సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ప్రభుత్వం చేసిన పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రి ఇప్పటివరకు ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యక్రమాలను క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జ్ లు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కె సి హరి,లాయర్ హేమాద్రి, యుగంధర్,రాష్ట్ర యాదవ్ ఫెడరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,తలారి మస్తానప్ప,జింకల జగన్నాథ్, అంజి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేశు లు,బొల్లు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కృపాకర్, బిజెపి నాయకులు హరిహర నాథ్, కొలిమి రామాంజనేయులు, జనసేన నాయకులు బండి శేఖర్ మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టాప్ బాండ్ పేపర్లు వెండర్స్ కృత్రిమ కొరత సృష్టిస్తున్న టువంటి సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు డివైఎఫ్ఐ వినతి

**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** ఒకపక్క నకిలీ స్టాంపులు మరోపక్క అధిక ధరలకు విక్రయిస్తున్నటువంటి స్టాప్ బాండ్ పేపర్లు వెండర్స్ కృత్రిమ కొరత సృష్టిస్తూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు స్టాంప్ బాండ్ పేపర్లను కొరత సృష్టించి ప్రవేట్ స్టాంపు బాండ్ పేపర్ల వెండర్స్ తో అధిక ధరలకు విక్రయించేలా చేస్తున్న సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, అధ్యక్షులు చంద్ర మాట్లాడు తూ ఒకపక్క కళ్యాణదుర్గం పట్టణంలో నకిలీ స్టాంపులు కలకలం మరోపక్క అధిక ధరలకు విక్రయిస్తున్నటువంటి స్టాంపు బాండ్ పేపర్ లైసెన్స్ ను రద్దు చేయాలి అవసరం మేరకు కావాల్సిన బాండ్లను సరఫరా చేయడంలో విఫలం చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు బాండ్ పేపర్లు దొరక్క చాలా ఇబ్బందు లకు గురవుతున్నారు.అదేవి ధంగా భూములు అమ్మడం కొనడం చేసేవారితో ఈ బాండ్స్ దొరకలేదు అనే నెపంతో అధిక డబ్బులు ఈ డాక్యుమెంట్ రైటర్స్ మరియు వెండర్స్ కు సమర్పించుకో వాల్సి వస్తుంది.కాబట్టి ఆర్డీవో వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డివైఎఫ్ఐగా పెద్ద



ఎత్తున ఆందోళన నిర్వహిస్తా మని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఉపాధ్యక్షుడు వంశీ,సహాయ కార్యదర్శి రంగా,ఆది,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తున్న పోలీస్ శక్తి బృందాలు

మహిళల భద్రతకు పోలీసుల పట్టుదల ఒక్క క్లిక్‌తో సహాయం

**బాపట్ల జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల రక్షణ, భద్రత కోసం రాష్ట్ర పోలీస్ శాఖ రూపొందించిన శక్తి యాప్ పై బాపట్ల జిల్లా పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు, శక్తి బృందాలు వివిధ పట్టణ ప్రాంతాల్లో మహిళల్లో చైతన్యం కల్పిస్తున్నాయి.ఈ నేపథ్యంలో బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయానికి చెందిన శక్తి బృంద సభ్యులు ఏఎస్ఐ రాజ్యలక్ష్మి, జానకి, ముని బాబు, పట్టణంలోని సూర్యలంక రహదారిలో ఉన్న ఫ్లైఓవర్ వద్దకు చేరుకొని మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు, డౌన్‌లోడ్ విధానం, అత్యవసర సమయంలో ఎలా ఉపయోగించాలో స్పష్టంగా వివరించారు. ఒక్క క్లిక్‌తో పోలీస్ సహాయం మీ వద్దకు చేరుతుంది. ఈ యాప్ ప్రతి మహిళ ఫోన్‌లో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా



విద్యార్థినులు, ఉద్యోగినులు తప్పక వినియోగించాలి అని శక్తి బృందం సూచించింది.ఈ కార్యక్రమం ద్వారా మహిళలలో ఆత్మవిశ్వాసం పెరిగే అవకాశం ఉందని, ఈ యాప్ భద్రతకు తోడ్పడే గొప్ప సాధనంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ సాంకేతిక అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# మీడియా మిత్రులకు రైల్వే పాసులు మంజూరు చేయాలి

బాపట్లలో జర్నలిస్టుల వినతి
ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు ప్రెస్ క్లబ్ వినతిపత్రం

**బాపట్ల జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాంప్ రిపోర్టర్)** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ పొందిన మీడియా మిత్రులకు రైల్వే పాస్ లు మంజూరు చేయాలని కోరుతూ బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు శనివారం ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో కేంద్రం రైల్వే పాసులను రద్దు చేయడం వల్ల జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయారని, ప్రస్తుతం కేవలం ఆర్టీసీ పాసులకే పరిమితం అయిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల ప్రయాణ సౌకర్యం కోసం రైల్వే పాసులను మళ్లీ ప్రారంభించాలని, అలాగే నివాస



స్థలాలిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గృహ నిర్మాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పందించిన ఎంపీ కృష్ణ ప్రసాద్, జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## తుడా భివృద్ధికి తోడ్పాటును అందించండి..

జిల్లా కలెక్టర్ ని కోరిన తుడా చైర్మన్..



**జూన్ 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తుడా భివృద్ధికి అన్ని విధాల తోడ్పటును అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ గారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు కోరారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారిని తుడా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తుడా భివృద్ధిపై చర్చించారు. తుడా పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ కు వివరించారు. తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోని గ్రామాలు, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తుడా చైర్మన్ వివరించారు. అందుకు అవసరమయ్యే ఆదాయ వనరులపై దృష్టి సారించామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## వైయస్సార్ సిపి నియోజకవర్గ ఇంటెలెక్టుల్స్ విభాగం అధ్యక్షునిగా బొడ్డేపల్లి నాగరాజు



**బూర్జ (ప్రజా జ్యోతి)** వైఎస్ఆర్సిపి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆముదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించడం జరిగింది ఈ మేరకు మండలంలోని గుత్తావిల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన బొడ్డేపల్లి నాగరాజు ఇంటెలెక్టుల్స్ విభాగానికి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ కు, మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ క్రమంలో బూర్జ మండల వైయస్సార్సీపి పార్టీ యువత నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.

## కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజవర్గం



**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ ప్రశాంతి గెద్దనాపల్లి గ్రామంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగణిగా డాక్టర్ ప్రశాంతి నియమితులయ్యారు . ఈ మేరకు శనివారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు సామాజిక బదిలీలో బాగంగా ద్రాక్షారామా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి. ఇక్కడకు రావడం జరిగిందని ఆమె తెలియజేశారు. వర్షాలు కురుస్తుందన్న సీజన్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్యం అందించడం జరుగుతుంది అన్నారు. డెంటల్ వైద్యాధికారిని శైలజ మాట్లాడుతూ ప్రతి శనివారం పంటికి సంబంధించి రోగులకు సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు డాక్టర్ అభిషేక్ శైలజ సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్ పలువురు అభినందనలు తెలిపారు.

## కాకినాడ జిల్లా జగ్గంపేట



**ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** హెర్నియాతో బాధపడుతున్న కటకం వెంకటరమణకు దాతల సహకారంతో సమకూరిన రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలి కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 28: స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన హెర్నియా తో బాధపడుతున్న కటకం వెంకటరమణకు టిడిపి సోషల్ మీడియా సైనికుడు పసుమర్తి సుబ్రహ్మణ్యం స్పందించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో ఆ పోస్ట్ ను చూసి స్పందించిన దాతలు సహాయంతో రెండు లక్షల రూపాయలు సమకూర్చడంతో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా బాధితులు వెంకటరమణకు రెండు లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, చంద్రు బ్రహ్మరాజు, సుంక విల్లి రమేష్,, ఇప్పర్ల సురేష్, దారా కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న అనంతగిరి కమ్యూనిటీ హాల్ భవనం.



**అనంతగిరి జూన్.28.ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరిలో లక్షలాది రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం తుప్పల మధ్యలో ఉండి పరిశుభ్రత లేక చెత్తాచెదారంనిండికంపు కొడుతుంది. ఒకప్పుడు భవనం సమావేశాలకు.పెళ్లి కార్యక్రమాలు ఇతర మంచి పనులకు ఉపయోగపడేది అధికారులు. పంచాయితీ పాలకులు నిర్లక్ష్యంగా విడిచి పెట్టడం వల్ల వృధాగా పడి ఉంది. తలుపులు.కిటికీలు మినహాయించి భవనం అంతా బాగా ఉంది ముఖ్యంగభవనం పంచాయతీ ఆధీనంలో ఉంటుంది పంచాయతీ కార్యదర్శి. సర్పంచ్ కలిసి ఇటువంటి వాటిపై దృష్టి పెట్టి మరమ్మతులు చేస్తే భవనం ఉపయోగంలోకి వస్తుంది. చిన్న చిన్న పనులు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చదిద్దే ఇంకిత జ్ఞానం లేకపోవడం అనంతగిరి ప్రజల దౌర్భాగ్యమని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. ఇంతకీ అనంతగిరి గ్రామపంచాయతీకి చెందిన కార్యదర్శి ఎవరో కూడా తెలియదు. మండల కేంద్రంలో ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాల్లో ఉన్న పంచాయతీల పరిస్థితి ఎలా ఉంటుందో మండలవాసులు అర్థం చేసుకోవచ్చు.

# త్రేతాయుగంలో శ్రీరాముడు ఆంజనేయ స్వామికి ఇచ్చిన మాట ప్రకారం కసాపురంలో లక్ష్మీ నారాయణ స్వామిగా అవతారం





**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు శనివారం ఆలయ అర్చకులు రాకేష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు రాకేష్ స్వామి మాట్లాడుతూ జ్ఞానులు, పీఠాధిపతులు తెలిపిన ఈ ఆలయ స్థలచరిత్ర పురాణాల ప్రకారం త్రేతా యుగం లో శ్రీరాముల వారు ఆంజనేయ నితో నీకు కసాపురం పూర్వ నామం కశ్యకపురం నందు నెట్టికంటి అనే క్షేత్రం ఏర్పడు ను అనగా నాకెందుకు స్వామి నీ పాద పద్మములే నాకు శరణం అనగా నేనెక్కడికి వెళ్తాను ఆంజనేయ నీ చెంతనే తూర్పు ఉత్తర ఈశాన్య దిశన నీ తల్లి సీతమ్మ లక్ష్మీ గా నేను నారాయణనిగా వస్తానని అన్నారు.ఇన్ని యుగాల తర్వాత శ్రీరాముల వారి ఇచ్చిన మాటే ప్రకారం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థాన%శ్రీ% శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి తూర్పు ఉత్తర ఈశాన్యం వైపు స్వామి అమ్మ వారి కోసం రాక కోసం చూడటంచూడటం ఇందుకు నిదర్శనం అని అన్నారు.ఇలాంటి దేవస్థానం ఇక్కడ రావడం ప్రజలు భక్తులు చేసుకున్న పుణ్యం గా భావించి అందరూ ఇలాంటి ఆలయం దర్శించి ధన్యులు కావాలని అన్నారు. అర్చకులు చెన్నకేశవ స్వామి మాట్లాడు తూ శ్రావణమాసం ఎంతో ప్రత్యేకంగా దేవస్థానంలో ప్రతి రోజు విశేష పూజలు ఉంటాయని ఈ శ్రావణ మాసాలలో 5 శనివారం 4 మంగళవారాలు మూడు ఆంజనేయస్వామి వారిని కసాపురం మురడి నేమకల్ దర్శించడం ఆనవాయితీ కుటుంబ సమస్యలు ఆర్థిక ఆరోగ్య మానసికంగా 3 ఆంజనేయ స్వామి దర్శించడం వీలుకాని ఎడలయెడల మన కసాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులతో భక్తులకు సువర్ణ అవకాశం1 నెట్టికంటి ఆంజనేయ స్వామి,2 బాలాంజనేయ స్వామి,3 ప్రసన్నాంజనేయ స్వామి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో వెలసిన 3 ఆంజనేయ స్వాముల కృపను పొందాలని ప్రతిరోజు అన్నదా నం ఉంటుందని అన్నారు. శనివారం రోజు నిత్య అన్న ప్రసాద వితరణకు వందలాది మంది భక్తులు రావడం చాలా విశేషం అని అన్నాను రావడం కోరుచున్నాము.ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు,రైల్వే టేషన్ సుధాకర్ ,శశివర్ధన్ ,శివ, రత్నం, మురళి, నారాయణ ,మల్లికార్జున స్వామి, అరుణ్, మహిళలు పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త , దాత పి. ఎల్. రాజు జయంతి.

**మెరిట్ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం**
**పేద రోగులకు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత.**





**పోడూరు, జూన్ 28,ప్రజాజ్యోతి న్యూస్టరిపోర్టర్ కేకే ఆర్ వెంకట్** ఊ.ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత పిఎల్ రాజు జయంతి కార్యక్రమం శనివారం జిన్నూరు గ్రామంలోని పెనుమత్స సీతమ్మ స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. పారిశ్రామికవేత్త పెనుమత్స రామచంద్ర రాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెనుమత్స సుబ్బరాజు, ప్రోగ్రాం కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సిహెచ్ శివ జ్యోతి, పి ఎల్ రాజు కుటుంబ సభ్యులు తదితరులు పి ఎల్ రాజు, సీతమ్మ పుణ్య దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిఎల్ రాజు జయంతి సందర్భంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు గోపాలరాజు(గోపి), వెంకటపతి రాజు (వర్మ) లు జిన్నూరు, పాలకొల్లు పరిసర ప్రాంతాలకు చెందిన పేద రోగులకు, వృద్ధులకు, పేద విద్యార్థులకు, మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సాయం, నగదు బహుమతులుగా సుమారు గా 1లక్షా 40వేల రూపాయలు పంపిణీ చేశారు. జిన్నూరు, పాలకొల్లు పరిసర ప్రాంతాల్లోని 25మంది పేదలకు రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని ఏఎస్ఆర్ జడ్పీ హైస్కూల్ లో గత విద్యాసంవత్స రంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 571 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి గుప్తాకు, 520 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన జి. హైమావతికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంకు సాధించిన పాలకొల్లు చాంబర్స్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి లక్ష్మణ్ కు.రూ. 5వేల నగదు బహుమతి అందజేశారు. పలువురు పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. పారిశ్రామికవేత్త రామచంద్రరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు సుబ్బరాజు, పెనుమత్స గోపాలం, ప్రోగ్రాం కన్వీనర్ బుద్ధరాజు, పీఎల్ రాజు కుటుంబ సభ్యుల చేతులమీదుగా మెరిట్ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం, పేదలకు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త రామచంద్రరాజు మాట్లాడుతూ చిన్న వయసు నుంచి ఎంతో కష్టపడి స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయులు పిఎల్ రాజు అని కొనియాడారు. పారిశ్రామికవేత్తగా హైదరాబాదులో స్థిరపడినా సొంత ఊరును మర్చిపోకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామ అభివృద్ధికి పిఎల్ రాజు ఎంతో సహకారం అందించారన్నారు. అలాగే మెరిట్ విద్యార్థులకు, పేద విద్యార్థులకు, నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ స్ఫూర్తిదాయకం గా నిలిచారన్నారు. సొసైటీ మాజీ అధ్యక్షులు సుబ్బరాజు మాట్లాడుతూ పిఎల్ రాజు, ఆయన కుమారులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు జిన్నూరు గ్రామానికే ఎంతో గర్వకారణం అన్నారు. పిఎల్ రాజు అడుగుజాడల్లోనే ఆయన కుమారులైన గోపి, వర్మ కూడా విద్యార్థులకు, పేద రోగులకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏఎస్ ఆర్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శివజ్యోతి మాట్లాడుతూ పిఎల్ రాజు కుటుంబం చాలా ఏళ్లుగా హైదరాబాదులో స్థిరపడినప్పటికీ కన్నతల్లి లాంటి సొంతఊరును మర్చిపోకుండా అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి ఏటా అత్యుత్తమ మార్కులతో ప్రధమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ. 10వేలు నగదు బహుమతులు అందించడం పట్ల పిఎల్ రాజు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కన్వీనర్ బుద్ధరాజు మాట్లాడుతూ పి ఎల్ రాజుకు చిన్నతనం నుంచి పేద ప్రజలు అంటే ఎంతో ప్రేమ చూపించే వారన్నారు. పుట్టిన ఊరి పట్ల ఎంతో మమకారం చూపించే వారన్నారు. సతీమణి సీతమ్మ పేరుతో ఆసుపత్రి భవనం నిర్మించడంతో పాటు, గ్రామంలో ప్రధాన స్మశానవాటిక అభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారన్నారు. వారి కుమారులు కూడా తల్లిదండ్రులను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రజాదర్బార్

**ప్రజల గళానికి బాట వేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**
**సమస్య ఉంటే చెప్పండి పరిష్కారం బాధ్యతగా తీసుకుంటా: ఎమ్మెల్యే హామీ**



**బాపట్ల జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల నియోజకవర్గ ప్రజలు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూర్యలంక రోడ్‌లో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, పిర్యాదులు ఎమ్మెల్యే కి వ్యక్తపరిచారు. నీటి సరఫరా, రహదారి మరమ్మతులు, పెన్షన్లు, పౌరసరఫరాలు, శుచిత్వ సౌకర్యాలు వంటి అంశాల్లో వచ్చిన వినతులను ఎమ్మెల్యే ఓపికగా విని, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి స్పందించారు. సేవ చేయడమే మా కర్తవ్యం. మీ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. నేను ప్రజలకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేననే నమ్మకంతో ముందుకు సాగుతున్నా అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు.ఇటువంటి ప్రజా దర్బార్లు నియమితంగా నిర్వహించి, ప్రతి ఒక్క పౌరుడికి పరిష్కార మార్గాలు చూపేందుకు తన కార్యాలయం అంకితభావంతో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యలు నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ప్రజా దర్బార్లు మాకు ధైర్యాన్నిస్తాయి, నమ్మకాన్ని పెంచుతాయి అని పలువురు అభిప్రాయపడ్డారు.

# కూటమి ప్రభుత్వం డైవర్శన్ పాలిటిక్స్ చేస్తోంది.

**ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ, అరాచక పాలన అమలు పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పైన దృష్టి సారించడం లేదు..**
**వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.**

**పాతపట్నం జూన్ 28, ప్రజా జ్యోతి న్యూస్** సిఎం చంద్రబాబు నాయకత్వంలో ని కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని చేస్తున్న అఘాయిత్యాలు, మాజీ ముఖ్యమంత్రి వై..ఎస్.జగన్మోహన్ రెడ్డి భద్రత విషయంలో హోమ్ మంత్రి వంగళపూడి అనిత చేసిన వ్యాఖ్యలపై, మాజీ సిఎం భద్రత పై పనికిమాలిన మాటలు మాట్లాడటం బాధ్యతారాహిత్యమని ఆయన ఒక శాసన సభ్యులే కాదు మాజీ ముఖ్య మంత్రివర్యులు అని గుర్తుపెట్టుకోవాలి. ఒక ప్రతిపక్ష పార్టీ గా మేము ప్రశ్నిస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్నా రాష్ట్రములో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు, నిరంకుసత్వం, అప్రజాస్వామిక పోకడలపై ద్రుష్టి తప్ప, ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం పైన దృష్టి లేదు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలో అమలులో ఘోరంగా విఫలం కావడం, ప్రజలు నుండి అగ్రహావేశాలు వెళువెత్తడంతో ఈ ప్రభుత్వం డైవర్శన్ పాలిటిక్స్ కు తెరతీసిందని ఆమె తెలియజేసారు. గత ప్రభుత్వం లో అమలైన పథకాలకు అదనంగా సంక్షేమ పథకాలు రాష్ట్రము లో ఇంటింటికి ఇస్తానని చెప్పి చంద్రబాబు గెలిచిన తర్వాత పూర్తిగా రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబాన్ని మోసం చేసారు.బాబు షూరిటీ మోసం గ్యారంటీ "అన్నాట్లు ఉంది ఈ కూటమి ప్రభుత్వం పాలన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము స్వాతంత్ర్యానంతరం చరిత్రలో ఇటువంటి అరాచక పాలనా,అక్రమ కేసుల బనాయింపు నిరంకుశ పాలన, దుర్మార్గమైన పాలన ఎన్నడూ చూడలేదని ఆమె ధ్వజమెత్తారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్.ఎస్. ఎస్ యూనిట్ మంజూరు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ను మంజూరు చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్ మధు సూధన రావు తెలిపారు. ప్రిన్సిపాల్ కళాశాలకు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మంజూరు కావడానికి విశేషంగా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గా కళాశాల జువాలజీ లెక్చరర్ డి రవిని నియమిస్తూ యూనివర్శిటీ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు యూనివర్శిటీ ఉత్తర్వులను ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గా నియమితులైన రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీజీ సెట్ లో విద్యార్థిని ప్రతిభ

**మ్యాథ్మెటికల్ సైన్స్ విభాగంలో 85 వ ర్యాంకు సాధించిన పొగిరి పద్మ**
**శుభాకాంక్షలు తెలిపిన కళాశాల సిబ్బంది**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల విడుదలైన పీజీ సెట్ ఫలితాల్లో పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న పొగిరి పద్మ అనే విద్యార్థిని తన ప్రతిభ కనబరిచింది. మ్యాథ్మెటికల్ సైన్స్ విభాగంలో 85 వ ర్యాంకు సాధించి విజయం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ మధుసూదన రావు ,మ్యాథ్స్ లెక్చరర్ ఎం మాధవి , కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

## మారెళ్ళ, ఉప్పర్లపల్లె సొసైటీల చైర్మన్ లు గా వై. ప్రభాకర్ రెడ్డి, అప్పా వేణుగోపాల్ లు.





**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలంలోని మారెళ్ళ, ఉప్పర్లపల్లె సొసైటీల చైర్మన్ ల గా వై ప్రభాకర్ రెడ్డి, అప్పా వేణుగోపాల్ ల ను ప్రభుత్వం నియమించారు. మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు గా ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన వై .ప్రభాకర్ రెడ్డి, మెంబర్లుగా బొందిమడుగుల గ్రామానికి చెందిన బి.మోహన్, రాంపల్లి గ్రామానికి చెందిన ఆర్. శ్రీనివాసులు, ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ గా ఉప్పర్లపల్లె గ్రామానికి చెందిన అప్పా వేణు గోపాల్, మెంబర్లుగా దిగువ చింతల కొండ కు చెందిన జి. చిన్న పెద్దయ్య, రాంపురం గ్రామానికి చెందిన పి. భీమలింగప్ప ల ను ప్రభుత్వం నామినేటెడ్ కింద నియమించారు. మారెళ్ళ సొసైటీ చైర్మన్ గా నియమిచ్చిన వై. ప్రభాకర్ రెడ్డి గతంలో రెండు పర్యాలు మారెళ్ళ సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికలలో విజయం సాధించారు. ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులుగా నియమించిన అప్పా వేణుగోపాల్ గతము నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ క్రమశిక్షణ గల మంచి నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వీళ్లను చైర్మన్ ల గా నామినేటెడ్ చేయాలని ప్రభుత్వానికి శాసనసభ్యులు కేఈ. శ్యామ్ కుమార్ ప్రతిపాదన ల ను ప్రభుత్వానికి పంపడంతో ప్రభుత్వం వీళ్ళని చైర్మన్ లగా నియమించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



**తాళ్లపూడి,జూన్28, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామ వాస్తవ్యులు గన్నిన రత్నాజీ సోదరి ఇటీవల మరణించారు మరణ వార్త తెలుసుకుని ఆమెచిత్రపటానికి నివాళు లర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ అనంతరం బల్లిపాడు గ్రామానికి చెందిన కమిడి సత్యనారాయణ (చిన్ని)తల్లికమిడిఅప్పాయమ్మ ఇటీవల మరణించడం జరిగిందికావున ఆమెచిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ శ్రీ కె.ఎస్ జవహర్ ఆత్కూరి రాంబాబు, బోడపాటి కాశీ, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్. జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ , మెరుపో వెంకట్రావు మల్లిపూడి రాంబాబు కొప్పాక కుమార్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

# నా దారి రహదారి అది వేసింది గుంతకల్లు నియోజకవర్గ ప్రజానీకం టిడిపి, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్లు పట్టణంలోని పరిటాల రవి కళ్యాణమండపం నందు గుంతకల్లు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర శ్రేయస్సు కోసం 24 గంటలు శ్రమిస్తున్నారని,కేవలం 30 రోజుల్లో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించుకున్న మీకోసం నేను నా కుటుంబం ఎంత చేసిన తక్కువే.గుంతకల్లు ప్రజల కోసం నా తమ్ముడు గుమ్మనూరు నారాయణ స్వామి చాలా కష్టపడి, ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనారిటీలు అన్ని వర్గాల వారిని కలుపు కుంటూపోతూ గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు, ఆనాడు పార్టీ మారి వచ్చిన నాతో పెద్దాయన చంద్రబాబు ఒక మాట అన్నారు.జయరాం ఇది ఐదు సంవత్సరాల రాజకీయం కాదు ఇది శాశ్వత రాజకీయం. నాతో నువ్వే కాదు, నా కొడుకుతో నీ కొడుకు వరకు ఈ రాజకీయం ఇలాగే కొనసాగాలి అని అన్నారు.మొన్ననే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం ఉంటుంది. కూటమి ప్రభుత్వ పార్టీలు కలిసే ఉంటాయి అని.భవిష్యత్తులో వైసిపి పార్టీ కనుమరుగు అవుతుంది.వైసిపి పార్టీ రాదు రా నివ్వము అని అన్నారు. సంవత్సర కాల సుపరిపాల నలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమం,అభివృద్ధి చేస్తూ ప్రజల్లోకి వెళ్ళేదమ్ము బిజెపి ,టీడీపీ ,జనసేన కూటమి ప్రభుత్వానికె ఉంది.తల్లికి వందనం పథకం అమలుతో ఒక్కసారిగా కూటమి ప్రభుత్వ మైలేజ్ 100 ను దాటేసింది. వైసిపి నాయకులకు దిక్కుతో చని స్థితిలో నోర్లు మోసుకుపో యాయి.ఉన్నమాట అంటే ఉలిక్కిపడినట్టు ఉంది గుంతకల్లు వైసీపీ పరిస్థితి, పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు ని తప్ప నేను ఎవరిని లెక్క చేయను,నా దారి రహదారి అది గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు నాకిచ్చిన బలం. గుంతకల్ల నియోజకవర్గంలో నారా చంద్రబాబు నాయుడు పుట్టి నరోజు శుభాకాంక్షలు తో 12 చెరువులకు నీరును అందిస్తాను.అలాగే గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు అతిపెద్ద సమస్య ధర్మవరం గేట్ నిర్మాణం కు రెండు కోట్ల 30 లక్షల రూపాయలు కేటాయించడమైనది త్వరలో భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తాం.రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో వందల కోట్లలో పెట్టుబడులు ఉంటే ఒక గుంతకల్లు నియోజకవర్గం లోని 2200 కోట్లతో రినో పరిశ్రమ పెట్టుబడులు పెట్టింది. సుమారు 100 కోట్ల రూపాయ లతో ఇప్పటికీ నియోజకవర్గం లో అభివృద్ధి పనులు చేస్తాము, ధోని ముక్కలా రోడ్డులో వైసిపి నాయకులు కబ్జా చేసిన స్థలాలను, ఆ నాడు మాటిచ్చాను అర్హులు అయిన వారందరికీ వారి పట్టాలు అందిస్తాను అని ఇప్పటికే 800 అర్జీలు వచ్చాయి వాటిలో 500 అర్జీలు అర్హులు తేలారు దసరా పండుగకు కానుకగా వారికి వారి స్థలాలను అందిస్తాను. గత నాయకుల మాదిరి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలతో మోచేతి నీళ్లు తాగే రాజకీయం చెయ్యను.మీసం మేలేసి, కాలర్ ఎగరేసుకుని వెళ్లేల బలుగు బలహీన వర్గాలతో నా రాజకీయం ఉంటుంది.కూటమి ప్రభుత్వం చేసిన మంచి అభివృద్ధి సంక్షేమ



పథకాల గురించి ప్రజలలో తెలిసేలా ప్రతి ఒక్కరూ కూటమి నాయకులు పని చేయాలి. కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు ఇస్తాను.ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్ కౌన్సిలర్ ఎన్నికలలో వారికి టికెట్ కేటాయించి గెలిపించు కునే బాధ్యత నాది. భవిష్యత్తు లో ఎలాంటి ఎన్నికలు వచ్చినా కూటమి తగ్గేది లేదు. వైసిపి మళ్లీ వచ్చేదే లేదు.అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కె సి హరి,లాయర్ హేమాద్రి, యుగంధర్,రాష్ట్ర యాదవ్ ఫెడరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప,జింకల జగన్నాథ్, అంజి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేశు లు,బొల్లు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కృపాకర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రామన్న చౌదరి, బిజెపి నాయకులు హరిహర నాథ్, కొలిమి రామాంజనేయులు, జనసేన నాయకులు బండి శేఖర్ మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కిరాతకుడు.. చంద్రబాబు అభివృద్ధి ప్రదాత






:రాష్ట్ర మంత్రి నిమ్మల శిరగారపల్లిలో రూ. 95 లక్షలతోఅభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, భూమిపూజ
ఐదేళ్ల జగన్ పాలనకు.. ప్రస్తుతం చంద్రబాబు పాలనకు చాలా వ్యత్యాసం వైసిపి నాయకుల చెప్పే మోసపుమాటలు నమ్మొద్దు
పింఛన్ రెట్టింపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉపాధ్యాయ కొలువుల భర్తీ అమలు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు

**ప్రజాజ్యోతి( స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ ,పోదూరు, మే -28:** గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసాన్ని సృష్టిస్తే, దేరాలను ప్రోత్సహించిన కిరాతకుడు జగన్ అని.. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి అభివృద్ధి ప్రదాత అని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం శిరగారపల్లిలో రూ. 95 లక్షల బియ్యంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఆయన ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన పది రోజుల వ్యవధిలో జగన్మోహన్ రెడ్డి ప్రజా వేదికను కూల్చి విధ్వంసానికి పాల్పడితే.. అరాచక పాలనకు విసిగి ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు పది రోజుల్లోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించి పునర్నాణానికి పూనుకున్నారని.. గత వైసిపి పాలనకు, నేటి కూటమి పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని మంత్రి రామానాయుడు విమర్శించారు. కూటమి పాలనతో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య పాలన అందుతుందన్నారు. ప్రజల సంక్షేమానికి అభివృద్ధి పథకాలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ల రెట్టింపు చేయడం చారిత్రాత్మకం అన్నారు. పింఛన్ సొమ్ము రూ.వెయ్యి పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే చంద్రబాబు పింఛన్ ను రెట్టింపు చేయడంతో నెలకు రూ.3000 కోట్లు చొప్పున ఐదేళ్లకు ఒక లక్ష 80 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఒక్క ఉపాధ్యాయ కొలువును భర్తీ చేసిందే లేదన్నారు.చంద్రబాబు 16 వేలకుపైగా పోస్టులు భర్తీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. ప్రతి విద్యార్థికి అమ్మ ఒడి పథకాన్ని వర్తింప చేస్తామని సాక్షాత్తు జగన్మోహన్ రెడ్డి భార్య భారతిరెడ్డి విద్యార్థి తల్లిదండ్రులను మోసగించారు అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం చంద్రబాబు ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం సొమ్మును అందిస్తున్నారు అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత గ్యాస్ సొమ్మును బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నామని, త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామనడానికి సంతోషిస్తున్నామని, రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్మును త్వరలోనే అందిస్తామన్నారు. నియోజక ప్రజల ఆశీర్వాదంతో ఇరిగేషన్ శాఖ మంత్రిగా కాలువలు,డ్రైన్ల పూడికతీత, కాలువ గట్ల పటిష్టతకు రూ.100 కోట్లు వెచ్చించి పనులు చేపట్టామన్నారు. గత ఐదేళ్ల పాలనలో గోదావరి వరద ఉధృతికి అనేక గ్రామాలు ముంపు గురవుతున్న రూపాయి ఖర్చు చేసి తట్ట మట్టి తీసి పూడికతీత పనులు చేపట్టిన దాఖలా లేవన్నారు. వైసీపీ మంత్రులు, నాయకులు చూసి వెళ్లడమే తప్ప రూపాయి ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టిన పరిస్థితి లేదన్నారు. వైసీపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వాసానికి, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి తేడాను గుర్తించి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని హితవు పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ మామిడిశెట్టి పెద్దిరాజు, యూనిట్ ఇన్చార్జి చిలుకూరి బాలాజీ, జనసేన మండల అధ్యక్షుడు వరబాబు, బిజెపి అధ్యక్షుడు చంటి, యూనిట్ ఇన్చార్జి మాజీ జడ్పిటిసి సభ్యుడు బోణం నాని, నాయకులు ఆరిమిల్లి రామశ్రీనివాసు, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్ మాతా రత్నరాజు, చిట్టూరి సీతారామాంజనేయులు, ప్రేమ్ కుమార్, చిలుకూరు అంజిబాబు, పిచ్చెట్టి వెంకటేశ్వరరావు తోటకూర నరసింహారావు, తమ్మినీడి సీతారాముడు, పెన్మత్స రామభద్ర రాజు, వివిధ శాఖల అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# 25లక్షల రూ/- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సీసీరోడ్డు కాలువాలు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు...





**పాతపట్నం జూన్ 28, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండల కేంద్రంలో అలికాం-బత్తిలి రహదారి ఆర్టీసీ బస్టాండ్ వద్ద సిసి రోడ్డు మరియు కాలువలు నిర్మాణం కొరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 25.00 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేంద్ర పౌర విమానాయన మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు,స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**తాళ్లపూడి, జూన్ 28,ప్రజాజ్యోతి న్యూస్** అన్నదేవరపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గొరిజాల వెంకట ప్రసాద్ సోదరుడు గొరిజాల రాంబాబు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించిన నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు అనంతరం తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి రవి తండ్రి రాంబాబు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , మండల టీడీపీపార్టీ ప్రెసిడెంట్ నామన పరమేశ్వర రావు , ముప్పిడి ప్రకాష్ కూటమి నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు

## 16వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పార్టీలకు అతీతంగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూన్ 28 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం తన క్యాంపు కార్యాలయం నందు 16వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 21లక్షల 64వేల 324రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఎంతో మంది నిరుపేదలు అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స కొరకు డబ్బులు లేక అప్పులు చేసుకొని చికిత్స తీసుకుని అనంతరం తన వద్దకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్నారని వారికి అండగా నిలబడుతూ పార్టీ లకు అతీతంగా ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసి న్యాయం చేస్తున్నా మని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఒక దేవుడిలా మా కుటుంబాలను ఆదుకుంటు న్నారని ఆయనకు మా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న

రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి శ్రీ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ



**ప్రజా జ్యోతి దేవనకొండ** శనివారం రోజున కర్నూల్ జిల్లా పరిషత్ సమావేశ భవనంలోరాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ. టి. జి. భరత్ గారి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి శ్రీ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు ఈ సమావేశానికి అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు మరియు జిల్లా స్థాయి అధికారులు సమావేశానికి హాజరయ్యారు

## మృతుల కుటుంబాలకు మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** బూర్జ మండలం కొరగం , సింగన్న పాలెం గ్రామాలలో ఇటీవల మరణించిన వైసిపి సానుభూతిపరుల కుటుంబాలను మాజీ స్పీకర్, రాష్ట్ర పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు.కొరగం సీనియర్ నాయకులు బెవర సూర్యారావు ,సింగన్న పాలెం మాజీ ఎంపీటీసీ గేదెల ముఖలింగం అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎం ఎల్ సి పాలవలస విక్రాంత్ జడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# సగిలేరు గురుకుల పాఠశాలను తరలిస్తే ఉద్యమిస్తాం

**ఆర్డీవో కార్యాలయ ఏవో గారికి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు**



**బద్వేల్ జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు బద్వేల్ నియోజకవర్గంలోని సగిలేరు గురుకుల పాఠశాలను తరలించాలని ఇచ్చినటువంటి ఆదేశాలను తక్షణమే ఆపాలని లేకపోతే విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఏవో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్నిలు సంయుక్తంగా మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం బి. కోడూరు మండలం, సగిలేరు బాలుర గురుకుల పాఠశాల 1983లో ఏర్పాటు చేయడం జరిగిందని,అప్పటినుంచి ప్రతి ఏడాది దాదాపు 600 మంది విద్యార్థులు పైగానే విద్యను అభ్యసిస్తున్నరని, సదరు గురుకుల బాలుర పాఠశాల ఆహ్లాదకరమైన చక్కని వాతావరణంలో ఉన్నదని,గత కొంతకాలంగా సగిలేరు గురుకుల పాఠశాలను ప్రభుత్వం పట్టించకపోవడం వలన ప్రస్తుతం పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సరైన మౌలిక సౌకర్యాలు కరువయ్యాయని, బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లి సమీపంలో ఉన్న మహా గురుకులం విలీనం చేసేందుకు కలెక్టర్ నిర్ణయం తీసుకుంటే బద్వేల్ నియోజకవర్గంలోని అధికార,విపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, ఇన్చార్జి లు ఏమయ్యారో ఎక్కడ ఉన్నారో అడిగే నాధుడే కనిపించడం లేదని వారు విమర్శించారు. కనీసం గురుకుల పాఠశాలను నిలిపేందుకు మాట్లాడే ధైర్యం చేయకపోవడం సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. తోట్లపల్లి దగ్గర నిర్మాణం రూపొందుకున్న మహా గురుకులంలో జూలై రెండవ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ గారు స్వయంగా ఆదేశాలు ఇవ్వడం సరైనది కాదన్నారు. దాదాపు 900 మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఇప్పటికే సగిలేరు, బ్రహ్మంగారిమఠం గురుకుల పాఠశాలలో పాత భవనాలలోని విద్యార్థులను తరలించవాలనుకోవడం ఆయా ప్రాంతాల ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి కాదన్నారు. తోటపల్లి మహా గురుకులానికి కొత్త అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహించి నూతన విద్యార్థులను ఎంపిక చేసి తరగతులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని, నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కొరత లేకుండా చూడాలన్నారు. సగిలేరులో ఉన్నటువంటి ఎస్సీ గురుకుల పాఠశాలను అక్కడే కొనసాగించి అక్కడున్నటువంటి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి అక్కడే తరగతులు నిర్వహించాలని వారు కోరారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన- పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు సగిలేరు గురుకుల పాఠశాలను అక్కడే కొనసాగించాలని అక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు నూతన భవనాలు, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంపల్లి అజయ్ కుమార్, డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు వై. వెంకట్రామిరెడ్డిని కలిసిన సన్మానించిన గుంతకల్లు ముస్లిం మైనార్టీ నాయకులు.



**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామీ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు ముస్లిం మైనార్టీ విభాగం పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎం ఎం రెహమాన్, ఉపాధ్యక్షులు షేక్ దాదా ఖలందర్, ఏ ఎం డి..మైనుద్దీన్ ల ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామి రెడ్డి ని మరియు వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షు రాలు వై.నైరుతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. నూతనంగా ఎన్నికైనటువంటి ముస్లిం మైనార్టీ విభాగం నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం తో తమకు పదవులు ఇచ్చినటువంటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామి రెడ్డి కి,అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నేరుతి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ముస్లిం మైనార్టీల సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఎం డి ఆర్. ఖలీల్, బూత్ కమిటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మౌలా,యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్, నూతనంగా ఎన్నికైనటువంటి మైనార్టీ విభాగం కార్యదర్శిలు సహాయ కార్యదర్శిలు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ముస్లిం మైనార్టీ నాయకులు ముస్లిం మైనార్టీ యువకులు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

# బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**బద్వేల్ జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి పెంచలయ్య పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం ఉదయం చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు. వారిని విద్యార్థులు, గ్రామస్తులు ఎల్లప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. పదవ తరగతి ఫలితాల సాధనలో చిన్నకేశంపల్లె పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. వరుసగా పదిసార్లు 100 శాతం ఫలితాలను సాధించిన ఘనత చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సొంతమన్నారు. ఆ ఫలితాల సాధనలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉండటం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధాకరమైనప్పటికీ, ప్రభుత్వ ఉద్యోగులకు నిబంధనల మేరకు బదిలీలు తప్పవన్నారు. విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించడం తమ బాధ్యతగా గుర్తించి బదిలీ పొందిన ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. బదిలీ పొందిన పాఠశాలలో కూడా వారు రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు టి.పెంచలయ్య, టి.వి.సుబ్బారావు, మాదన విజయకుమార్, ఎస్.వరలక్ష్మి లను దుశ్శాలవలతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్ కుమార్ రెడ్డి, శివ ప్రసాద్, రవీంద్రారెడ్డి, పి.సుబ్బరాయుడు, ఎస్.గౌస్ బాషా, సి.వి.రమణ, వై.రామ్మోహన్, పీరాన్ సాహెబ్, సి.హెచ్.సాగర్, అరుణ్ కుమార్, సుజాత గ్రామ పెద్ద ఓ.ప్రతాప్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ - 2 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి, స్థానిక శాసనసభ్యులు.





**పాతపట్నం జూన్ 28 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గంలో బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు,మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మెప్మా ఆర్ పి ఎస్ లకు ట్యాబ్‌లు పంపిణీ ప్రజలకు మెరుగైన సేవలకే ముందడుగు

**బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా ట్యాబులు పంపిణీ**



**బాపట్ల జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పౌరులకు మరింత వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలనే దృష్టితో బాపట్ల పురపాలక సంఘ మెప్మా ఆర్.పి.యస్. సభ్యులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో బాపట్లలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రజల వద్దకు సత్వరంగా సేవలు చేరాలంటే ఫీల్డ్ స్థాయిలో పనిచేసే ఉద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం. ఈ ట్యాబ్‌లు వారి పనితీరును మెరుగుపరచి, సేవా విభాగాల్లో సమర్థతను పెంచుతాయి అని తెలిపారు. ట్యాబ్‌లను స్వీకరించిన మెప్మా ఆర్ పి ఎస్ లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ విధులు మరింత నిబద్ధతతో నిర్వర్తించేందుకు ఈ సాంకేతిక సాధనాలు ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు.

## ఇటీవల మరణించిన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**బూర్జ (ప్రజా జ్యోతి)** మండలంలోని కొరగం మరియు సింగన్న పాలెం గ్రామలలో ఇటీవల మరణించిన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ రాష్ట్ర పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కొరగం సీనియర్ నాయకులు బెవర సూర్యారావు సింగన్న పాలెం మాజీ ఎంపీటీసీ గేదెల ముఖలింగం అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబలను శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి పాలవలస విక్రాంత్ జడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇటీవల మృతి చెందిన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన ..., ఆముదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్



**బూర్జ (ప్రజా జ్యోతి)** మండలంలోని తోట వాడ మరియు సింగన్న పాలెం గ్రామలలో ఇటీవల మరణించిన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఆమదాలవలస నొజకవర్గ వైయస్సార్సీపి పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ తోటవాడలోని బుడితి ధాలయ్య సింగన్న పాలెం మాజీ ఎంపీటీసీ గేదెల ముఖలింగం అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబలను శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొంచాడ రాము, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామానికి చెందిన రాయుడు దొరబాబు కు సేవారత్న పురస్కారం



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** దక్షిణ భారతదేశంలో గల ఐదు రాష్ట్రాలలోని వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు వివిధ పురస్కారాలతో సత్కరించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గాను ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారిచే కర్ణాటక మాజీ మంత్రివర్యులు ఇండస్గేరి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కర్ణాటక డాక్టర్ ఎస్ బి చబ్బీ చేతుల మీదుగా సేవా రత్న పురస్కారాన్ని రాయుడు దొరబాబు అందుకోవడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా పలువురి ఆయనను అభినందించారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com